Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 284 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :284 | మంగళవారం 14 అక్టోబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774



## రెండో జాబితా విడుదల చేసిన పీకే..

- ఆ విషయంలో వీడని సస్పెన్స్..!
- ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌పై బరిలో దిగనున్న రాఘోపూర్ నుంచి పోటీ చేస్తానని గతంలో పీకే ప్రకటించారు
- అయితే ఇప్పటికే తన పార్టీ అభ్యర్థులతో రెండు జాబితాలు ప్రకటించిన ఆయన..
- రాఘోపూర్ స్థానాన్ని మాత్రం ఇంకా ఏ జాబితాలో పెట్టలేదు.



## రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దు

- రాహుల్ 'ఓటు చోరీ' వ్యాఖ్యలపై పిల్.. తోసిపుచ్చిన సుప్రీం
- ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది



## ప్రపంచానికి మరింత మంది ట్రంప్‌లు కావాలి

- ఇజ్రాయెల్ కనేసేట్ స్టాండింగ్ ఓవేషన్
- వచ్చే ఏడాది ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదిస్తా
- బందీల విడుదలకు కృషి చేసిన ట్రంప్‌ను యూదు ప్రజలు వేల సంవత్సరాల పాటు గుర్తుంచుకుంటారు
- శాంతి స్థాపన కోసం ఆయన చేస్తున్నంతగా ఎవరూ చేయడం లేదు.

## రాజధాని అభివృద్ధికి
# ముందడుగు

- రాజధాని ఎడారి అన్నారు.. వేశ్యల రాజధాని అన్నారు..
- రైతులు రెట్టింపు ఫలాలు అనుభవించేలా చేస్తాం
- రాజధాని ఏర్పాటుకు దారి చూపింది అమరావతి రైతులే
- రైతుల సమస్య పరిష్కారానికి ముగ్గురితో కమిటీ
- సీఆర్డీఏ భవనాన్ని అట్టహాసంగా ప్రారంభించిన సీఎం చంద్రబాబు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

మొన్నటి వరకు అధికారంలో ఉన్న నాయకులు అమరావతి రాజధాని ఎడారి అన్నారు.. వేశ్యల రాజధాని అన్నారు.. అపహాస్యం చేశారు. భూములు ఇచ్చిన రైతులు రెట్టింపు ఫలాలు అనుభవించేలా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జీం7 విధానంలో నిర్మించిన సీఆర్డీఏ భవనాన్ని సోమవారం సీఎం చంద్రబాబు రాజధానికి భూములు ఇచ్చిన రైతులతో కలిసి ప్రారంభించారు. సీఆర్డీయే, ఏడీసీఎల్‌తో పాటు మున్సిపల్ శాఖకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే చోట నుంచి కార్యకలాపాలు నిర్వహించేలా ప్రభుత్వం భవన నిర్మాణాలు చేపట్టింది. ఈ కార్యాలయంలో ప్రారంభం అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. రాజధాని ఎక్కడ - మిగతా3లో



## నమ్మించి మోసం చేశారు

- నకిలీ మద్యం కేసు.. సంచలన విషయాలు బయటపెట్టిన జనార్దన్‌రావు
- వైకాపా పాలనలో జోగి రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ
- "ఏప్రిల్‌లో జోగి రమేశ్ ఫోన్ చేసి నకిలీ మద్యం తయారు చేయాలన్నారు.
- కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు సహకరించాలని కోరారు.
- నకిలీ మద్యం తయారీకి సంబంధం లేదు
- రమేశ్‌తో చిన్నప్పటి నుంచి నాకు పరిచయం ఉంది

## పోలీసుల్లో క్రీడా స్ఫూర్తిని
# నింపేందుకే పోటీలు

### హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**



అఖిల భారత పోలీస్ పవర్ లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సోమవారం ఏపీఎస్పీ 6వ బెటాలియన్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. ఐదు రోజుల పాటు రెండు ప్రాంతాల్లో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. పోలీసుల క్రీడా స్ఫూర్తిని నింపేందుకు గత ఏడాది ఈ పోటీలు ప్రారంభించామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మొదటి సారిగా పోటీలు జరగటం శుభ పరిణామమన్నారు. పవర్ లిఫ్టింగ్‌తో పాటు, యోగా పోటీలను నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. యోగాలో రాష్ట్రం గిన్నిస్ బుక్ సాధించిన సంగతి తెలిసిందే అని అన్నారు. రాజధానిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. క్రీడలకు కూటమి ప్రభుత్వం పాధాన్యత ఇస్తుందన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి 1011 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొననున్నారని మంత్రి అనిత పేర్కొన్నారు.



## 'సూపర్ జీఎస్టీ'
# ఈవెంట్‌కు ఆహ్వానం

- ప్రధాని మోదీతో భేటీపై సీఎం చంద్రబాబు ట్వీట్
- ఢిల్లీలో ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశం
- కర్నూలు, విశాఖపట్నంలో జరిగే కార్యక్రమాలకు రావాలని విజ్ఞప్తి
- నవంబర్‌లో విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు
- 25 ఏళ్ల ప్రజాసేవ పూర్తిచేసుకున్న ప్రధానికి ప్రత్యేక అభినందనలు
- ప్రజలకు మేలు చేసే జీఎస్టీ సంస్కరణలను ప్రశంసించిన సీఎం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నాడు ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరగనున్న రెండు కీలక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆయన ప్రధానిని స్వయంగా ఆహ్వానించారు. ఈ భేటీ అనంతరం, తన పర్యటన వివరాలను చంద్రబాబు ట్వీట్ చేసి వెల్లడించారు. నవంబర్ 14, 15 తేదీలలో విశాఖపట్నంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025కు అధ్యక్షత వహించాలని ప్రధాని మోదీని కోరినట్లు చంద్రబాబు తెలిపారు. దీంతో పాటు, త్వరలోనే కర్నూలులో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' పేరుతో నిర్వహించనున్న కార్యక్రమానికి కూడా రావాలని ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా తీసుకొచ్చిన నూతన తరం జీఎస్టీ సంస్కరణలకు ప్రజల నుంచి వస్తున్న స్పందనను వేడుకగా జరిపేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. అంతకుముందు, ప్రభుత్వ అధినేతగా 25 సంవత్సరాల ప్రజాసేవను పూర్తి చేసుకున్న అరుదైన మైలురాయిని చేరుకున్నందుకు ప్రధాని మోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున చంద్రబాబు అభినందనలు తెలిపారు.

## 'నేను తిరుమలకు వస్తా.
# చంద్రబాబు కూడా రావాలి

- అక్కడ నేను తప్పు చేశానని నువ్వు చెబితే నేను ఏ శిక్షకైనా సిద్ధమే.
- నా భార్య,పిల్లలతో తిరుమలకు వస్తా. చంద్రబాబు కూడా కుటుంబంతో తిరుమలకు రావాలి.
- కస్టడీలో ఉన్న జనార్ధన్‌రావుతో తన పేరును చెప్పిస్తారా?
- తప్పులను కప్పి పుచ్చుకునేందుకు చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు
- 'జనార్ధన్ పిల్లల్ని వేధించి నాపై తప్పుడు కేసులు పెట్టించారు
- ప్రభుత్వాన్ని నిలదీస్తే తప్పుడు కేసుల్లో ఇరికించారు
- లైడిటెక్టర్ పరీక్షలకు నేను రెడీ..

విజయవాడ: టీడీపీ నేతల చుట్టూ తిరుగుతున్న నకిలీ మద్యం కేసులో తన పేరును ఆ కేసులో నిందితుడితో చెప్పించడంపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ మండిపడ్డారు. కస్టడీలో ఉన్న జనార్ధన్‌రావుతో తన పేరును చెప్పిస్తారా? అంటూ ప్రశ్నించారు. తప్పులను కప్పి పుచ్చుకునేందుకు చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈరోజు(సోమవారం, అక్టోబర్ 13వ తేదీ) విజయవాడ నుంచి ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన - మిగతా3లో





## భూటాన్ వల్లే బెంగాల్‌లో వరదలు.. పరిహారం చెల్లించాలి

- "భూటాన్ నుంచి ముంచుకొచ్చిన నదీ జలాల కారణంగానే మాకు నష్టం జరిగింది
- రాష్ట్ర ప్రభుత్వమే అన్ని సహాయక, పునరావాస చర్యలు చేపడుతోంది
- ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

## మద్రాస్ హైకోర్టుకు మందలింపు..

కరూర్ కేసు సీబీఐకి అప్పగింత

న్యాయసమ్మతమైన, పక్షపాతరహిత విచారణ అనేది పౌరుల హక్కు

మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను దేశ సర్వోన్నత న్యాయస్థానం



# వైద్యుల సమస్యలు పరిష్కరించండి

## నల్ల బ్యాడ్జీలతో ఆరోగ్యశాఖ నిరసనలు




**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 13 :**
సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న వైద్యులు తమ ఆందోళనను తీవ్రతరం చేయక ముందే ప్రజారోగ్యం ఇబ్బందులు కాకుండా ఉండటానికై ప్రభుత్వం వైద్యులతో చర్చలు జరిపి వైద్యుల సమస్యలకు పరిష్కారం చూపాలని సిబ్బంది కోరారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే డాక్టర్లు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రిలే దీక్షలకు మద్దతుగా సోమవారం రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పనిచేసే వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని తెలియజేసి డాక్టర్లకు సంఘీభావాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ కోట పెంపునకు పీహెచ్సీ డాక్టర్లు ఆందోళన చేపడుతున్నారన్నారు.గతంలో ఉన్న 30 శాతాన్ని పది శాతానికి తగ్గించడం అన్యాయమన్నారు. అయితే దాన్ని 20% పెంచాలని, మూడేళ్ల పాటు పీజీ సీట్లు కొనసాగించాలని వైద్యులు డిమాండ్ చేయడం, అలాగే 20 నుంచి 25 సంవత్సరాలు పని చేసినా వైద్యులకు పదోన్నతి లేకనే పదవీ విరమణ చేస్తుండటం అన్యాయమన్నారు. జీవో నెంబర్ 99ను రద్దు చేయాలన్నారు. చంద్రన్న సంచార క్లినిక్ లకు 5000 రూపాయలు భత్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా వైద్యులకు 50% మూలవేతనంతో పాటు నోషనల్ ఇంక్రిమెంట్లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారిని అన్నపూర్ణ, బహుళార్థ ఆరోగ్య విస్తరణ అధికారి నాగరాజు, హెల్త్ సూపర్వైజర్లు కామరాజు, శివశంకర్, అనురాధ, హెల్త్ అసిస్టెంట్ రాఘవేంద్ర, ఎం.ఎల్. హెచ్.పిలు, ఏ.ఎన్.ఎం.లు,104 సిబ్బంది,పీహెచ్ సీ సిబ్బంది పాల్గొన్నారు.

# వాతావరణంలో మార్పు వచ్చింది అప్రమత్తంగా ఉండండి.

## కమ్యూనిటీ హెల్త్ అధికారి అన్నపూర్ణ



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్13 :**
వాతావరణంలో మార్పు వచ్చింది అప్రమత్తంగా ఉండాలని కమ్యూనిటీ హెల్త్ అధికారి అన్నపూర్ణ తెలియజేశారు. సోమవారం కృష్ణయ్య కాలవ నందు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో పాటు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణంలో మార్పు వచ్చింది ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీళ్లు నిల్వ ఉండటం ద్వారా. వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఐదు రోజులకు మించి మురికి నీళ్లు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. దోమల నివారణకు దోమతెరలు వాడాలన్నారు. కాశివడ పోసిన నీళ్లు మాత్రమే తాగాలన్నారు. వారంలో ఒకరోజు "ఫ్రైడే డ్రై డే"కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. ఆరోగ్య సూత్రాలను పాటించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శివ శంకర్, ఆరోగ్య కార్యకర్త, ఎం ఎల్.హెచ్.పి అనూష, ఏ. ఎన్.ఎం.ఉమా, ఆశా కార్యకర్త, సుమలత గ్రామస్తులు పాల్గొన్నారు.

# పీ.ఇ.ఎస్ మెడికల్ కాలేజీలో

## ఫస్ట్ ఇయర్ ఎం.బి.బి.ఎస్ (24వ బ్యాచ్) ప్రారంభోత్సవం

**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 13:**




కుప్పం పీ.ఇ.ఎస్ మెడికల్ కాలేజ్‌లో నిర్వహించిన ఫస్ట్ ఇయర్ ఎంబిబిఎస్ (24వ బ్యాచ్) ప్రారంభోత్సవ కార్యక్రమం, కొత్తగా చేరిన విద్యార్థుల కోసం ఒక స్ఫూర్తిదాయక ఆరంభంగా నిలిచింది. ఈ కార్యక్రమం కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, కొత్తగా చేరిన విద్యార్థుల తల్లిదండ్రుల సాన్నిధ్యంతో ఘనంగా జరిగింది. కార్యక్రమం పిఇఎస్ మెడికల్ కాలేజ్ ఆడిటోరియంలో ప్రారంభమైంది. డీన్, ప్రిన్సిపాల్ డా.హెచ్.ఆర్. కృష్ణరావు స్వాగత ప్రసంగం అందించి, కళాశాల సాధించిన విజయాలు, వైద్య విద్యలో ఉన్నతతకు పి.ఇ.ఎస్ యొక్క కట్టుబాటును వివరించారు.డా.ఎ.కె. కౌశిక్, ప్రొఫెసర్, కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఎస్.ఆర్.ఎం.సి అలాగే పీ.ఇ.ఎస్ మెడికల్ కాలేజ్ పూర్వ విద్యార్థి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన పి.ఇ.ఎస్‌లో గడిపినతన విద్యార్థి దశ అనుభవాలను పంచుకుంటూ, కళాశాల అభివృద్ధి పట్ల గర్వాన్ని వ్యక్తం చేశారు. వైద్య విద్యార్థుల ప్రయాణంలో సహనం మరియు నిరంతర అధ్యయనం ఎంత ముఖ్యమో ఆయన వివరించారు. డా. సురేష్ కృష్ణమూర్తి, మెడికల్ డైరెక్టర్, తన ప్రసంగంలో వైద్య వృత్తిలో అత్యవస రమైన మూడు సూత్రాలను గుర్తుచేశారు. నిబద్ధత, కరుణ, ఉన్నతత. ఆయన ప్రసంగం విద్యార్థులు, తల్లిదండ్రుల మనసులను తాకింది. కార్యక్రమం చివరిగా డా.సుబ్రహ్మణ్య ఎన్. కే,మెడికల్ సూపరింటెండెంట్, వోట్ఆఫ్ థ్యాంక్స్అందించారు. ఆయన అన్ని అతిథులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా చేరిన విద్యార్థుల తల్లి దండ్రులు చురుకైన భాగస్వామ్యాన్ని చూపగా, ఇది పీ.ఇ.ఎస్ మెడికల్ కాలేజ్ యొక్క సమగ్ర,సహకార పద్ధతిని ప్రతిబింబించింది. ఈ భాగస్వామ్యం విద్యాప్రయాణంలో మద్దతు వ్యవస్థల ప్రాముఖ్యతను బలపరిచింది.



# పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు - శంకుస్థాపనలు

## - ప్రారంభోత్సవాలతో ఎమ్మెల్యే బాలకృష్ణ బిజీ బిజీ.






**ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధితులకు సిఎంఆర్.యఫ్ చెక్కులు - లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ.**
**మూడ్రోజులు ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం పర్యటనలో అధికారులు - ప్రజాప్రతినిధులతో సమీక్షలు- సమావేశాలు.**



**హిందూపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్13:**
హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ మూడు రోజుల హిందూపురం పర్యటనలో భాగంగా ఆది-సోమవారం నియోజకవర్గం పరిదిలో చిలమత్తూరు పంచాయతీ తుమ్మలకుంటలో అర్హత కలిగిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. తదుపరి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాసంలో మున్సిపాలిటీ అభివృద్ధి గురించి సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. హిందూపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలుపుతానని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. తదనంతరం సాయంత్రం ఎమ్మెల్యే నివాసం వద్ద 69 మందికి రూ.45 లక్షల సియం ఆర్ యఫ్ చెక్కుల పంపిణీ చేశారు. సోమవారం హిందూపురం మండలం కిరికెర పంచాయతీ యస్.బసవన పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.64 లక్షలతో నిర్మించిన తరగతి గదుల భవనమునకు ప్రారంభోత్సవం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఆ తర్వాత యన్.ఆర్.ఇ.జి.యస్. నిధులు ఒక కోటి రూపాయలతో బసవనపల్లి నుండి భరత్ నగర్ వరకు వేసిన బిటి రహదారి ప్రారంభోత్సవం రిబ్బన్ కటింగ్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. హిందూపురం పట్టణం రహమత్ పురంలో వున్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో రూ. ఒక కోటి 20 లక్షలతో నిర్మించే అదనపు భవనం నిర్మాణా నికి భూమి పూజ చేశారు.అనంతరం పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక వరంగా కూటమి ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ తగ్గింపునకు సంఘీభావంగా చిన్న మార్కెట్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు జరిగే ర్యాలీలో ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ ర్యాలీ అడుగడుగునా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రజలకు అభివాదం చేస్తూ ఉల్లాసంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యా ర్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారు లు, ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం.

### జాతీయ లీగల్ అడ్వైజర్‌గా

# నాయనపల్లి అనుదీప్ జయసింహ.



**కడప, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 13:**
అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం .(ఎ.బి.ఎ.బి.ఎస్) జాతీయ లీగల్ అడ్వైజర్‌గా నాయనపల్లి అనుదీప్ జయసింహను నియమించినట్లు అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం జాతీయ కార్యవర్గ కమిటీ అధ్యక్షుడు అడ్వకేట్ వాంద్రాసి పెంచలయ్య మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ లీగల్ అడ్వైజర్‌గా ఎన్నికైన అనుదీప్ జయ సింహ మాట్లాడుతూ ప్రతినిత్యం అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ లీగల్‌గా సేవలంది స్తూ అఖిల భారత భక్తుల సంఘం సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈయన ఏపీ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. తనను జాతీయ కమిటీ లీగల్ అడ్వైజర్‌గా నియమించినందుకు జాతీయ కమిటీకు ఆయన ధన్య వాదాలు తెలిపారు.

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావును

# సత్కరించిన టిడిపి నేతలు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 13:**
స్వచ్ఛ్ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ మున్సిపాలిటీగా అవార్డు అందుకున్న కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావును మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, కుప్పం నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు జాకీర్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ ఉమాపతి, బాలాజీ లు ఘనంగా సత్కరించారు. కుప్పం మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కమిషనర్ శ్రీనివాసరావు ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం మున్సిపాలిటీని రాష్ట్రస్థాయిలో ఉత్తమ మున్సిపాలిటీగా అవార్డు ఇవ్వడం పట్ల టిడిపి నేతలు అభినందించారు.

# మా దళితవాడకు త్రాగునీరు కల్పించండి సార్



**పెనుమూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్13:**
మా దళితవాడకు త్రాగునీరు సాకర్యం కల్పించండి సార్ అని పెనుమూరు మండలం గొల్లపల్లి దళితవాడ ప్రజలు వేడుకుంటున్నారు. ఎన్నో ఏళ్లుగా తమ దళితవాడకు త్రాగు నీరు లేకపోవడంతో పక్కనే ఉన్న రైతు పొలాల్లో వెళ్లి తచ్చుకుటి తాగుతున్నామని వారు తెలిపారు. ప్రభుత్వాలు మారినా తమకు నీటి సమస్య మాత్రం అలాగే కొనసాగుతోందని గ్రామస్తులు వాపోయారు. అధికారులు వచ్చి చూస్తామని చెప్పి వెళ్లిపోతారే కానీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస తాగునీటి సౌకర్యం కల్పించాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# కూటమిలో రోడ్లకు మహర్దశ



**పెనుమూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 13:**
కూటమి ప్రాంతంలో రోడ్లకు మహర్దశ వచ్చింది. పెనుమూరు మండలంలోని గ్రామాల్లో జోరుగా సిమెంట్ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ నిధులతో జరుగుతున్న ఈ రోడ్ల పనులు గ్రామాల్లో వేగంగా పూర్తి అవుతున్నాయి. రామక్రిష్ణాపురం కాలనీలో నిర్మాణంలో ఉన్న సిమెంట్ రోడ్డును సోమవారం మండల టిడిపి అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు, యువత అధ్యక్షుడు చిరంజీవి రెడ్డి, గంగాధరం, పరిశీలించారు. పనులు నాణ్యతతో చేయాలని పంచాయతీ రాజ్ అధికారులకు సూచించారు.

# భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

## తాసిల్దార్ లోకనాథ్ పిళ్ళై



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 13:**
భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం అని ఎస్ఆర్ పురం మండల తాసిల్దార్ లోకనాథ పిళ్ళై అన్నారు. సోమవారం ఎస్ ఆర్ గురు తాసిల్దార్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు 15 అర్జీలు వచ్చాయి అందులో మూడు పొజిషన్ సర్టిఫికెట్ మూడు మ్యుటేషన్, రెండు దారి సమస్యలకు సంబంధించింది. నాలుగు రేషన్ కార్డ్ సమస్యలు మూడు ఇంటి స్థలాల సమస్యలకు అర్జీలు వచ్చాయని తెలిపారు. వీటిని పరిశీలించి పరిష్కరిస్తామని తాసిల్దార్ లోకనాథ పిళ్ళై తెలిపారు.ద

# యూరియా కొరతను నివారించండి

## తలపా దామోదరం రెడ్డి

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 13:**



శ్రీకాళహస్తి డివిజన్ సహాయ సంచాలకుల కార్యాలయము నందు కాంగ్రెస్ పార్టీ తరఫున రాబోవు రబీ సీజన్‌కు రైతులకు యూరియా కొరతను నివారించాలని శ్రీకాళహస్తి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ రెడ్డి వినతి పత్రం అందజేయడం జరిగినది. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ రైతులు యూరియా అంధక పక్క రాష్ట్రమైనటువంటి తమిళనాడు (పల్లిపట్టు) నుంచి యూరియా కొనుగోలు చేస్తున్నారని దానివల్ల రైతులకు పెట్టుబడులు అధికం అవుతున్నాయని కావున రాబోవు రబీ సీజన్ దృష్ట్యా రైతులకు యూరియా కొరతను నివారిస్తూ రైతులను ఆర్థిక నష్టాల నుండి వారిని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని అభివృద్ధికి ముందడుగు





-మొదటిపేజీ తరువాయి

పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారు. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టింది. రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని అమరావతిలో ఏర్పాటు చేశాం. రాజధాని నిర్మాణానికి భూమి కావాలి... ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించాం. భూమి కోసం ఎదురుచూస్తున్న సమయంలో అమరావతి రైతులు నాకు దారి చూపారు. రాజధాని నిర్మాణానికి భూ సమీకరణ అనే కొత్త విధానాన్ని తెచ్చాం. సమీకరణ విధానాన్ని విజయవంతం చేసిన చరిత్ర అమరావతి రైతులదే. ప్రపంచంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ విధానం లేదు...మనమే ఈ విధానాన్ని తెచ్చాం... సక్సెస్ చేశాం. అమరావతి పనుల రీ%-%స్టార్ట్ తర్వాత మొదటిగా సీఆర్డీఏ బిల్డింగ్ ప్రారంభమైంది.. నాకు సంతోషంగా ఉంది. సీఆర్డీఏ భవన ప్రారంభం రాజధాని అభివద్ధి యాత్రకు ఆరంభం."అని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉంటుంది. రైతులు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. ఇంటికో పారిశ్రామికవేత్త విధానం అమరావతి నుంచే ప్రారౌభం కావాలి. అమరావతి అభివద్ధికి ఆటంకాలు లేవు. అమరావతిని క్వాంటం వ్యాలీ చేస్తున్నాం... విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. ఒకప్పుడు ఐటీ.. ఇప్పుడు క్వాంటం, డేటా సెంటర్, ఏఐ వంటి టెక్నో రంగాలదే హవా. అమరావతి రైతుల అభివద్ధికి అండగా ఉంటాం... చేయూతనిస్తాం. రాజధాని అమరావతి పునాదులు చాలా బలంగా ఉన్నాయి. దేశంలోని పవిత్ర దేవాలయాలు, మసీదులు, చర్చీల నుంచి మట్టి, జలాలు తెచ్చి శంకుస్థాపన చేశాం. రాజధాని అభివద్ధి కోసం ప్రతి రోజూ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తాను. అమరావతి రైతులను మరిచేదే లేదు. త్వరలో భూములిచ్చిన రైతులతో ప్రత్యేకంగా సమావేశం అవుతా. అందరం కలిసి రాజధానిని అభివద్ధి చేసుకుందాం." అని సీఎం చెప్పారు. రాజధాని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూస్తాం. రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. రాజధాని రైతుల సమస్యలు పరిష్కరించే బాధ్యతను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తీసుకోవాలి. రైతులతో నిరంతరం మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను ఈ ముగ్గురు తీసుకుంటారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ నరేంద్ర, కొలికపూడి శ్రీనివాసరావు, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కూటమిలో మద్యం ప్రకంపనలు

**తిరుపతి :** ఏపీలో నకిలీ మద్యం ప్రకంపనలు సృష్టించింది. చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నకిలీ మద్యం శిబిరం వెలుగులోకి వచ్చింది. ఎక్సైజ్ అధికారుల తనిఖీలో బయటపడింది. ఈ నకిలీ మద్యం తయారీలో సంబంధం ఉన్నట్టు ఆరోపణలు రావడంతో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి పై పార్టీ వేటు వేసింది. మరో నేతపై కూడా టిడిపి హై కమాండ్ చర్యలు తీసుకుంది. అయితే దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అస్త్రంగా మార్చుకుంది. అయితే నకిలీ మద్యం పై ఆరోపణలు వచ్చిన వెంటనే తాము చర్యలు తీసుకున్నామని.. ఈ నిందితులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో ముందస్తు ఒప్పందం కుదిరింది అన్న అనుమానాలు ఉన్నాయి. అయితే ఇవేవీ పట్టించుకోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదే పనిగా ప్రచారం చేస్తోంది. అయితే దీనిపై కేవలం టిడిపి నేతలు కౌంటర్ ఇస్తున్నారు. బిజెపితో పాటు జనసేన నేతలు స్పందించకపోవడం కూటమిలో ఉన్న గ్యాప్ ను తెలియజేస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది మూడు పార్టీల మధ్య సమన్వయం బాగానే నడిచింది. ఇది ఉమ్మడి ప్రభుత్వం కావడంతో ఏ పార్టీపై రాజకీయంగా విమర్శలు వచ్చినా.. తిప్పి కొట్టాల్సిన అవసరం మూడు పార్టీలపై ఉంది. గతంలో చాలా పరిణామాల విషయంలో మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు సాగాయి. కానీ ఇప్పుడు నకిలీ మద్యం వ్యవహారంలో మాత్రం తెలుగుదేశం పార్టీని టార్గెట్ చేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ దానిని అడ్డుకోవడంలో కేవలం తెలుగుదేశం మాత్రమే ముందుంటోంది. ఈ విషయంలో బిజెపితో పాటు జనసేన నేతలు పెద్దగా కలుగజేసుకోవడం లేదు. దీనిని ఛాన్స్ గా తీసుకుంటోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అదే పనిగా టిడిపి పై వ్యతిరేక ప్రచారం చేస్తోంది కూటమి మరో 15 ఏళ్ల పాటు కొనసాగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బలంగా కోరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. కూటమిలో తాము ఉన్నామన్న విషయాన్ని మూడు పార్టీలు మరిచిపోతున్నాయి. ఆ పార్టీపై ఆరోపణలు వచ్చాయి కదా.. తామెందుకు స్పందించాలన్న రీతిలో జనసేనతో పాటు బిజెపి నేతలు ఉన్నారు. నకిలీ మద్యం వ్యవహారంలో టిడిపి నేతల పేర్లు బయటకు వచ్చాయి. వారిపై చర్యలు తీసుకుంది పార్టీ నాయకత్వం. గత వైసిపి ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు భిన్నంగా చంద్రబాబు ముందుగానే చర్యలకు ఉపక్రమించారు. కానీ ఎందుకో ఈ విషయంలో జనసేనతో పాటు బిజెపి నుంచి సహాయ నిరాకరణ ఎదుర్కొంటోంది తెలుగుదేశం పార్టీ. ఇలానే ముందుకు సాగితే కూటమిలో ఇబ్బందికర పరిస్థితులు రావడం ఖాయం.



**రిమాండ్ రిపోర్ట్ లో సంచలన విషయాలు**

నకిలీ మద్యం కేసు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు ప్రస్తావించారు పోలీసులు. కల్తీ మద్యం కేసులో కింగ్ పిన్ జనార్ధన్ రావు 2012 నుండి లిక్కర్ వ్యాపారం ప్రారంభించారు. ఒెఔఖీ బార్ ను నిర్వహిస్తున్నారు. లాభాలు వస్తున్న సమయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో హైవే మీద ఉన్న ఒెఔఖీ బార్ ఇతర ప్రదేశానికి మార్చారు. వ్యాపారంలో పోటీ పెరగడం, దీనికి కరోనా తోడవడంతో 2021 వరకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడ్డారు. 2021 నుండి నకిలీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించారు. మొట్టమొదటిగా హైదరాబాద్ నిజాంపేటలో ఒక గది అద్దెకి తీసుకొని కల్తీ మద్యం తయారీ చేశారు. మద్యాన్ని 35 లీటర్ల ప్లాస్టిక్ డబ్బాలో నింపి.. నకిలీ ఇన్వాయిస్ లతో విజయవాడ ఇబ్రహీంపట్నం పంపించే వాడు. అక్రమ మద్యం డబ్బాలపై ఫినాయిల్ స్టిక్కర్ వేసి ఆర్టీసీ కొరియర్ ద్వారా ఇబ్రహీంపట్నం చేరవేసే వాడు. ప్లాస్టిక్ డబ్బాల్లో మద్యం ఉన్నా ఎటువంటి అనుమానం తలెత్తేది కాదు. కేసులో ం5 నిందితుడు హాజీ దాన్ని రిసీవ్ చేసుకునే వాడు. ఈ అక్రమ మద్యాన్ని లీటర్ బాటిల్ లో తన బార్ లో లూస్ విక్రయాలు చేయటం వల్ల పెద్దగా అనుమానం కలగలేదని రిమాండ్ రిపోర్టులో పొందుపరిచారు. 2022లో ఇ 7 పేరుతో మరో ఆరుగురితో కలిసి హైదరాబాద్ లో మరో కొత్త బార్ ప్రారంభించాడు జనార్ధన్. అక్కడి నుండి 35 లీటర్ల బాటిల్స్ లో అక్రమ మద్యం తీసుకొచ్చి ఇబ్రహీంపట్నం ఒెఔఖీ బార్ లో అమ్మడం జరిగింది. 2023 జనవరిలో ఆరుగురు భాగస్వాములతో కలిసి గోవా వెళ్లాడు జనార్ధన్ రావు. గోవాలో తెలుగు వ్యక్తి (ఈ కేసులో ం3) బాలాజీ లిక్కర్ స్టోర్ లో జనార్ధన్ కు పరిచయం ఏర్పడింది. అప్పటి నుండి ఇద్దరూ రెగ్యులర్ టచ్ లో ఉన్నారు. ఏపీ లో లిక్కర్ ధరలు ఎక్కువగా ఉండడంతో గోవా నుండి ఖరీదైన లిక్కర్ బ్రాండ్ కొనుగోలు చేస్తున్నారని జనార్ధన్ కు చెప్పాడు బాలాజీ. గోవాలో దొరుకుతున్న ఖరీదైన మద్యం మాదిరి నకిలీ మద్యాన్ని ఏపీకి పంపిస్తానని జనార్ధన్ కు ప్రతిపాదించాడు బాలాజీ.డిస్టలరీస్ తో బాలాజీకున్న పరిచయాలతో క్యారమిల్, స్పిరిట్ ఇతర ముడి పదార్థాలు పంపగా 2023 నుండి ఇబ్రహీంపట్నం ఒెఔఖీ బార్ లో కల్తీ మద్యం తయారీ ప్రారంభించాడు జనార్ధన్ రావు. 2023 ఏప్రిల్ నుండి కల్తీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించాడు జనార్ధన్ రావు. నకిలీ లేబుల్స్ కేసులో ం4గా ఉన్న రవి హైదరాబాద్ నుండి సరఫరా చేశాడు. బాటిల్స్ మూతలు హైదరాబాద్ నుండి సరఫరా చేశాడు దారబోయిన ప్రసాద్.బెంగుళూరు, ముంబై, ఢిల్లీ నుండి ఏపీకి జనార్ధన్ కు ఐరిష్ వ్యాన్ లో సరఫరా చేశాడు బాలాజీ. ఒెఔఖీ బార్ లో ఒకరోజు ఉండి కల్తీ మద్యం కోసం మిశ్రమం తయారు చేశాడు బాలాజీ. తర్వాత మిశ్రమం సాయంతో జనార్ధన్ రావు సోదరుడు జగన్ మోహన్ మంజీర విస్కీ, కేరళ మార్ట్ విస్కీ, ఓల్డ్ అడ్మినరల్, క్లాసిక్ బ్లూ వంటి కల్తీ మద్యం తయారు చేశాడు.మొదట కల్తీ మద్యం బాటిల్స్ ఒెఔఖీ బార్ లో నే విక్రయించారు. ఒక్కో క్వార్టర్ బాటిల్ పై 40 రూపాయలు లాభం గడించాన జనార్ధన్ రావు. 2024 ఎన్నికల సమయంలో నిఘా పెరగడంతో బాలాజీ స్పిరిట్ సరఫరా చేయలేదు. కొత్తగా ప్రైవేట్ మద్యం దుకాణాలు తెరవడంతో కల్తీ మద్యం కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేశాడు జనార్ధన్ రావు. తంబళపల్లి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్రారెడ్డికి జనార్ధన్ రావు స్నేహితుడు. టీడీపీ నేత జయచంద్రారెడ్డి అనుచరుడు సురేంద్ర నాయుడు, జయచంద్రారెడ్డి పీఏ రాజేశ్ వైన్ షాపులు కొనుగోలు చేశారు. ములకలచెరువుకు చెందిన బాలగిరి సిద్దా ద్వారా రాజేష్, సురేంద్రతో స్నేహం చేశాడు జనార్ధన్ రావు. వారికి మద్యం వ్యాపారంలో అనుభవం లేకపోవడంతో వ్యాపారంలో నష్టం చవిచూశారు. దాంతో షాపులు జనార్ధనరావు పర్యవేక్షణ చేయమన్నారు. 2025 మే, జూన్ లో ములకలచెరువులో కల్తీ మద్యం తయారీ ప్రారంభించాడు జనార్ధన్ రావు. అదే సమయంలో ఇబ్రహీంపట్నంలో కూడా కల్తీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించి విక్రయాలు జరిపాడు. జయచం ద్రారెడ్డి ఆఫ్రికాలో ఉన్నాడని తెలిసి అక్కడికి గత నెల 25న వెళ్ళాడు జనార్ధన్ రావు. ఆఫ్రికాలోని రువాండలో జనార్ధన్ ఉన్న సమయంలో ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం తయారీపై దాడులు నిర్వహించారు. అది తెలుసుకుని జనార్ధన్ ఇండియాకు వచ్చాడు" అని రిపోర్టులో పొందుపరిచారు.

## వైసీపీ నేతల్లో అసంతృప్తులు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పరిస్థితులు క్షణం క్షణం మారిపోతున్నాయి. ఏపీలో ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడంతో ఆ పార్టీలో కీలకంగా పనిచేసిన పలువురు నేతలు అధికార కూటమి వైపు మొగ్గు చూపారు. ఆ సమయంలో ఆ పార్టీ భవిష్యత్తు లేదని భావించిన నేతలు, వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ స్థిరత్వం కోసం టిడిపి జనసేన పార్టీలలో చేరారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారినట్లు తెలుస్తోంది. తాజాగా ఆ నేతల్లో కొందరు మళ్లీ వైసీపీ వైపు మొగ్గుచూపుతున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.జిల్లాల వారీగా చూస్తే, వైసీపీని విడిచి వెళ్లిన వారిలో చాలా మంది కొత్త పార్టీల్లో సరైన గుర్తింపు పొందలేదనే భావన కలిగింది. ముఖ్యంగా మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసరెడ్డి , ఆళ్ల నాని, మోపిదేవి వెంకటరమణ వంటి నేతలకు కూటమి ప్రభుత్వంలో పెద్దగా ప్రాధాన్యం దక్కలేదని అంటున్నారు. ఒకప్పుడు జిల్లాల్లో ప్రభావవంతమైన నేతలుగా ఉన్న వీరు ఇప్పుడు కొత్త పార్టీల్లో రెండో శ్రేణి నేతలుగా మారిపోయిన పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.మరోవైపు మాజీ ఎమ్మెల్యేలు ఉదయభాను, కిలారు రోశయ్య , పెండెం దొరబాబు వంటి వారు తమ స్థాయిని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నా, పార్టీ అంచనాలకు తగ్గ గుర్తింపు అందలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉదయభాను ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడిగా పని చేస్తున్నప్పటికీ, పెద్దగా రాజకీయ ప్రభావం చూపలేకపోయారు. ఇదే సమయంలో దొరబాబు పిఠాపురం ప్రాంతంలో యాక్టివ్‌గా ఉన్నప్పటికీ, ఆయనకూ పెద్దగా అవకాశాలు రాలేదు.వైసీపీకి చాలా కాలం సన్నిహితుడిగా ఉన్న మాజీ ఎంపీ వి. విజయసాయిరెడ్డి అయితే రాజకీయ సన్యాసం ప్రకటించి పూర్తిగా పార్టీకి దూరమయ్యారు. కానీ పార్టీని విడిచి వెళ్లిన ఇతర నేతలు మాత్రం ఇప్పుడు మళ్లీ పాత గూటికి చేరాలా అనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. వీరిలో కొందరు ఇప్పటికే వైసీపీ నాయకులతో అనధికారికంగా సంప్రదింపులు ప్రారంభించినట్టు చెబుతున్నారు. మరికొందరు మాత్రం జగన్ మోహన్ రెడ్డి నుంచి ఆహ్వానం వస్తే తిరిగి చేరతామని భావిస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఈ నేతల పరిస్థితి "ముందుకెళ్తే నుయ్యి, వెనక్కి వస్తే గొయ్యి" అన్నట్లు మారింది. కొత్త పార్టీల విధానం, పనితీరు తమ రాజకీయ ధోరణికి సరిపోకపోవడం వల్ల వారు అసహనంతో ఉన్నారని చెబుతున్నారు. తమ గత రాజకీయ జీవితం వైసీపీ, అంతకు ముందు కాంగ్రెస్ వాతావరణంలో సాగిందని, ఇప్పుడు కూటమి పార్టీల ధోరణి పూర్తిగా భిన్నంగా ఉందని కొందరు సన్నిహితుల వద్ద వాపోతున్నారని సమాచారం.ఇలా, ఈ రాజకీయ వలసదారుల భవిష్యత్తు ఏ దిశలో సాగుతుందో, నిజంగా ఎవరైనా మళ్లీ వైసీపీలో చేరుతారా లేదా అన్నది చూడాల్సిందే. కానీ ఈ ప్రచారం మాత్రం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఊహాగానాలకు తావిస్తోంది.

## 'నేను తిరుమలకు వస్తా. చంద్రబాబు కూడా రావాలి..

-మొదటిపేజీ తరువాయి

జోగి రమేష్.. చంద్రబాబు దిగజారుడు రాజకీయాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన భార్యా బిడ్డల సాక్షిగా ఏ తప్పూ చేయలేదని, నకిలీ మద్యం కేసుతో అసలు తనకు సంబంధమే లేదని స్పష్టం చేశారు. ఈ కథ మొత్తం చంద్రబాబుదేనని, సిట్ చీఫ్‌కు కథ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ అంతా కూడా చంద్రబాబే అందిస్తున్నారని మండిపడ్డారు. 'జనార్ధన్ పిల్లల్ని వేధించి నాపై తప్పుడు కేసులు పెట్టించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తే తప్పుడు కేసుల్లో ఇరికించారు.లైడిటెక్టర్ పరీక్షలకు నేను రెడీ.. చంద్రబాబు మరి నువ్వు?. నకిలీ లిక్కర్ స్కాం కేసులో నా ప్రమేయం లేదు. నాకు సంబంధం ఉందని నిరూపిస్తే నేను ఏ శిక్షకైనా సిద్ధమే. నా భార్య,పిల్లలతో తిరుమలకు వస్తా. చంద్రబాబు కూడా కుటుంబంతో తిరుమలకు రావాలి. అక్కడ నేను తప్పు చేశానని నువ్వు చెబితే నేను ఏ శిక్షకైనా సిద్ధమే. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా జనార్ధన్‌తో నా పేరు చెప్పించారు. రిమాండ్ రిపోర్టులో నా పేరు లేదు. కృష్ణాజిల్లా నా అడ్డా. నేను ఇక్కడే ఉంటా. నాపై చేస్తున్న ఆరోపణల్ని మీ ఇంట్లో వాళ్లు కూడా నమ్మరు' అని జోగి రమేష్ స్పష్టం చేశారు.

## నమ్మించి మోసం చేశారు.

**అమరావతి:** నకిలీ మద్యం కేసులో నిందితుడు జనార్దన్‌రావు సంచలన విషయాలు బయటపెట్టాడు. వైకాపా పాలనలో జోగి రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ జరిగిందని పేర్కొన్నాడు. కూటమి ప్రభుత్వం రాగానే నిఘా పెరగడంతో తయారీ ఆపేసినట్లు వివరించాడు. "ఏప్రిల్‌లో జోగి రమేశ్ ఫోన్ చేసి నకిలీ మద్యం తయారు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు సహకరించాలని కోరారు. నకిలీ మద్యం తయారీ మొదట ఇబ్రహీంపట్నంలో పెట్టాలనుకున్నాం. రమేశ్ ఆదేశాలతో తంబళ్లపల్లిలో తయారీ ప్రారంభించాం. తంబళ్లపల్లి అయితే చంద్రబాబుపై బురద జల్లొచ్చని చెప్పారు. ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు. నన్ను కావాలనే ఆఫ్రికాలోని నా మిత్రుడి వద్దకు పంపారు. జోగి రమేశ్ తన మనుషులతో లీక్ ఇచ్చి రైడ్ చేయించారు. తెదేపా వారిని చంద్రబాబు సస్పెండ్ చేయడంతో ప్లాన్ మార్చారు. ఇబ్రహీంపట్నంలోనూ సరకు తెచ్చి పెట్టాలన్నారు. ఇబ్రహీంపట్నం గోదాములో ముందురోజే సరకు తెచ్చిపెట్టారు. మళ్లీ లీక్ ఇచ్చి రైడ్ చేయించారు. సాక్షి మీడియాను కూడా ముందే అక్కడ ఉంచారు. పథకం ప్రకారం చంద్రబాబు సర్కారుకు చెడ్డపేరు వచ్చిందని రమేశ్ చెప్పారు. అనుకున్నట్టే అంతా జరిగింది.. నువ్వు ఆఫ్రికా నుంచి రావొద్దని చెప్పారు. అంతా నేను చూసుకుంటా.. బెయిలిప్పిస్తా అని హామీ ఇచ్చారు. ఆ తర్వాత హ్యాండిచ్చారు. నా తమ్ముడిని కూడా ఇరికించారు. జయచంద్రారెడ్డికి వచ్చే ఎన్నికల్లో సీటు రాదని జోగి రమేశ్ నమ్మించారు. జయచంద్రారెడ్డికి.. నకిలీ మద్యం తయారీకి సంబంధం లేదు. రమేశ్‌తో చిన్నప్పటి నుంచి నాకు పరిచయం ఉంది. నమ్మించి మోసం చేశారు. అందుకే బయటకు వచ్చి నిజం చెబుతున్నా" అని జనార్దన్‌రావు తెలిపాడు.

## పాలిటిక్స్‌కి రాయపాటి ఫ్యామిలీ దూరం

**గుంటూరు :** రాజకీయంగా ఒక వెలుగు వెలిగిన చాలా కుటుంబాలు తర్వాత కనుమరుగయ్యాయి. అటువంటి జాబితాలో చాలా కుటుంబాలు ఉన్నాయి. అయితే గుంటూరు జిల్లాలో తనకంటూ రాజకీయం చేసిన రాయపాటి కుటుంబం ఇప్పుడు.. స్వచ్ఛంద విరమణ చేయాల్సి వచ్చింది. ఆ పరిస్థితులు దాపురించాయి. చిన్న వయసులోనే కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజ్యసభలో అడుగుపెట్టారు రాయపాటి సాంబశివరావు. తెలుగుదేశం ప్రభంజనంలో సైతం ఆయన గెలిచిన సందర్భాలు ఉన్నాయి. అయితే రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితుల్లోకి వెళ్ళింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో టిడిపిలోకి వచ్చారు రాయపాటి. ఒకసారి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. రెండోసారి పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఎన్నికల్లో ఆయనకు కానీ.. కుటుంబానికి కానీ ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదు చంద్రబాబు. దీంతో ఎన్నికలకు ముందు రాయపాటి కుమారుడు టిడిపి నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అందుకే టిడిపి అధికారంలోకి వచ్చినా ఆ కుటుంబానికి ఎటువంటి ప్రాధాన్యం లేకుండా పోయింది. అందుకే ఆ కుటుంబం పూర్తిగా రాజకీయాలనుంచి వైదొలగాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 1982లో తెలుగుదేశం పార్టీ ( ఆవిర్భవించింది. ఆ సమయంలో యువజన కాంగ్రెస్ లో ఉన్నారు రాయపాటి సాంబశివరావు. కమ్మ సామాజిక వర్గం నేత కావడంతో ఆయనను గుర్తించింది కాంగ్రెస్ పార్టీ. తొలిసారిగా రాజ్యసభకు నామినేట్ చేసింది. అప్పుడు ఆయన వయసు కేవలం 39 సంవత్సరాలు మాత్రమే. అటు తరువాత కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని నేతగా ఎదిగారు రాయపాటి. 1996, 1998, 2004, 2009లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా గెలిచారు. 2014లో టిడిపి తరఫున పోటీ చేసి మరోసారి పార్లమెంట్ సభ్యులు అయ్యారు. 2019లో టిడిపి తరఫున పోటీ చేసి ఓడిపోయారు. 2024 ఎన్నికల్లో తనతో పాటు తన కుమారులను పోటీ చేయించాలని చూశారు. కానీ మారిన సమీకరణ నేపథ్యంలో చంద్రబాబు చాన్స్ ఇవ్వలేదు. 2024 ఎన్నికల్లో రాయపాటి సాంబశివరావు నరసారావు పేట పార్లమెంట్ సీటును ఆశించారు. గుంటూరు నుంచి కూడా అవకాశం కోరారు. కుమారుడు రంగారావుకు సత్తెనపల్లి టికెట్ అడిగారు. కానీ సత్తెనపల్లి నుంచి మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ కు ఛాన్స్ దక్కింది. గుంటూరు నుంచి పారిశ్రామికవేత్త పెమ్మసాని చంద్రశేఖర్ కు అవకాశం ఇచ్చారు. నరసరావుపేట పార్లమెంట్ స్థానం నుంచి లావు శ్రీకృష్ణదేవరాయలకు అవకాశం ఇచ్చారు. దీంతో రాయపాటి కుమారుడు రంగారావు తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశారు. అయితే ఇప్పుడు టిడిపి అధికారంలోకి వచ్చి 16 నెలలు దాటుతోంది. కానీ ఇంతవరకు రాయపాటి సాంబశివరావుకు ఎటువంటి పిలుపు లేదు. దీంతో రాజకీయాలనుంచి నిష్క్రమించడమే మేలని ఆ కుటుంబం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. చూడాలి వారి నిర్ణయం ఎలా ఉంటుందో?

## మున్సిపల్ పారిశుధ్యం, ఇంజనీరింగ్, డ్రైవర్ల, సమస్యలను పరిష్కరించకపోతే సమ్మె తప్పదు.



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్13:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని,మున్సిపల్ కార్పొరేషన్‌లోని పారిశుధ్యం, ఇంజనీరింగ్, డ్రైవర్, విభాగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో సంబంధి త మంత్రిత్వ శాఖ, ప్రభుత్వం జాప్యం చేయడానికి నిరసిస్తూ..ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఏఐటీ యూసీ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సోమవారం ఉదయం చిత్తూరు నగర పాల సంస్థ అసిస్టెంట్ కమిషనర్‌కి ,ఆరోగ్యశాఖ అధికారికి ,చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ అసోసియేషన్ వర్కర్స్ యూనియన్ సమ్మె నోటీస్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్‌అధ్యక్షులు నాగ రాజు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఐదు కోట్ల మంది ప్రజలను అంటురోగాలు ప్రబలకుండా ఎవరు నిద్రలేవకముందే, నిద్రలేచి నగరాన్ని ,పట్టణాన్ని పరిశుభ్రం చేస్తున్న కార్మికుల న్యాయమైన సమస్య లను పరిష్కరించడంలో ప్రభుత్వ అధికా రులు నిర్లక్ష్యం తగదు అన్నారు. కావున ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి నాయకులు మనీ, దాసరి చంద్రా, రఘు, మున్సిపల్ కార్పొరేషన్ ఔట్సోర్సింగ్ వర్కర్ యూనియన్ నాయకులు వాసు, జయ శంకర్, లోకనాథం, వినాయక, ప్రవీణ్, సుగుణ, సుకన్య, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో
### అటెండర్ తిరుమలేశుపై లేఖర్లు, స్టాంప్ వెండర్ల ఆగ్రహం



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 13:**
అసభ్యప్రవర్తన, బెదిరింపులు, తప్పుడు ఆరోపణలతో కార్యాలయ వాతావరణం దెబ్బతింటోందని ఆరోపణలు చేశారు. దస్తావేజు లేఖర్లు సోమవారం రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న తిరుమలేశు ప్రవర్తనపై దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.తిరుమలేశు కార్యాలయానికి వచ్చే దస్తావేజుదారులతో అసభ్యంగా ప్రవర్తించడం, గట్టిగా అరుస్తూ లేఖర్లను "బ్రోకర్లు", "దళార్లు" అంటూ అవమానించడం జరుగుతోందని వారు తెలిపారు. దస్తావేజులు వ్రాసే సమయంలో అనవసరమైన జోక్యం చేసుకుని, కార్యాలయ పనుల్లో ఆటంకాలు కలిగిస్తున్నాడని లేఖర్లు మండిపడ్డారు. పలుమార్లు తిరుమలేశు కార్యాలయంలో రచ్చలు సృష్టించి సిబ్బందిని బెదిరించడం,ఫోటోలు తీస్తూ తప్పుడు ఆరోపణలు చేయడం వంటి ఘటనలు చోటుచేసుకు న్నాయని వారు తెలిపారు.ఈ నేపథ్యంలో రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్లు కలిసి రిజిస్ట్రార్ ఆనంద రెడ్డికు పత్రం సమర్పించారు. తిరుమలేశుపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకుని కార్యాలయ వాతావరణం సక్రమంగా ఉండేలా చూడాలని వారు కోరారు. స్థానికంగా ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారగా, రిజిస్ట్రేషన్ సేవలను వినియోగించుకునే ప్రజలు కూడా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక ఊరట
### బొజ్జల సుధీర్ రెడ్డి కృషి ప్రశంసనీయం



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్13 :**
ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు రాజకీయపరమైన భేదాభిప్రా యాలు లేకుండా సహాయం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని లబ్ధిదారులు అభినందించారు. రేణిగుంట మండలంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం పంపిన చెక్కులను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డ సతీమని బొజ్జల రిషితా రెడ్డి స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు.ఈ సందర్భం గా మొత్తం ?14,83,943/- విలువ గల చెక్కులను 14 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా బొజ్జల రిషితారెడ్డి మాట్లాడుతూ రేణిగుంట మండలంలోని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే కోరు కుంటారని, ఎవరికైనా కష్టంవచ్చిన ప్పుడు తక్షణమే స్పందించి, పరిష్కారం చూపడా నికి ప్రయత్నించే ఆయన నిబద్ధత ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించింద న్నారు. పేదల పట్ల ప్రేమ, ప్రజలపట్ల బాధ్యతఅనే భావాలతో ముందుకు సాగు తున్న ఎమ్మెల్యే సుధీర్ కృషిని ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మండల అధ్యక్షులు చంద్రారెడ్డి, పట్టణఅ ధ్యక్షులు మహబూబ్ బాషా, మునస్వామినాయుడు, దేవళ్ల రమణ, నెల్లూరు సుబ్రహ్మణ్యం, మురళి, కిరణ్, దినేష్, సుధా, నవాబ్, కన్నారెడ్డి పాల్గొన్నారు.

## కల్తీ మద్యం విక్రయాలు వైసిపి పాలన లోనే జరిగింది
### ఎమ్మెల్యే సోదరుడు రాజా




**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 13:**
కల్తీమద్యం విక్రయాలు జోరుగా సాగింది, వైసీపీ ప్రభుత్వంలోనే అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సోదరుడు రాజ అన్నారు. సోమవారం కార్వేటినగరం మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కృపాలక్ష్మి వైసిపి నాయకులు ర్యాలీగా వచ్చి ఎక్సైజ్ సీఐకి కల్తీ మద్యంపై చర్యలు తీసుకోండి అని వినతి పత్రం ఇవ్వడం ఎలా ఉందంటే దేయ్యాలకు వేదాలు వర్ణించినట్లు ఉన్నది. గత ఐదు సంవత్సరాలుగా లిక్కర్ మంత్రిగా ఉన్న నారాయణస్వామి హయాంలోనే కల్తీ మధ్య విక్రయాలు వేలకోట్లు కుంభకోణాలు జరిగాయి, ఆ కల్తీ మద్యం తాగి వందలాది మంది, మృత్యువాత పడ్డారు అప్పుడు తెలీదా కల్తీ మద్యం గురించి మీకు ఇష్టం వచ్చినట్లు మీరు నిరసనలు ర్యాలీ చేస్తే ఇకపై ఊరుకోం మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి లిక్కర్ మంత్రిగా ఉన్నప్పుడు 3,500 కోట్లు అక్రమాలు జరిగాయని సిబిఐ ఎంక్వయిరీలో నిర్ధారించారు. ఇకపై ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోమని ఎమ్మెల్యే సోదరుడు రాజా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చెంగల్రాయ యాదవ్ సహకార సంఘ అధ్యక్షుడు జనార్ధన్ రాజు, రవి యాదవ్, గోపిశెట్టిపల్లి రాజా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మురళి మైనారిటీ నాయకుడు సంధాని, కొల్లాగుంట పవన్, తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా అవార్డ్స్-2025 అందుకున్న వీకోట కవులు

**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్13:**



చిత్తూరుజిల్లా వికోట పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు. హైదరాబాద్ జరిగినటు వంటి ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం లోని, నందమూరి తారక రామారావు కళా మందిరంలో వివిధరంగాలలో సేవలు అందిస్తున్న ప్రము ఖులకు సౌత్ ఇండియా అవార్డ్స్-2025ను అందించారు. మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్, హైదరా బాద్ వారుఎంతో ప్రతిష్టాత్మాకం గానిర్వహించిన, ఈ కార్యక్రమం దక్షిణాది రాష్ట్రాలలో వివిధ రంగాలలో ప్రతిభచూపిన వారికి ఇచ్చిన అవార్డులను వి.కోట పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, కవులు, రచయితలు అయిన డాక్టర్ కవికోకిల కొరారి వెంకట రత్నంకు గోల్డెన్ నంది అవార్డు -2025, డాక్టర్ గడ్డం శాంతకుమారికి క్రాంతి పురస్కార్-2025ల సుప్రముఖుల చేతులమీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రముఖులు అత్యధికంగా పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎం.జీ.ఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో

## సి.పి.ఆర్ అవగాహనా సదస్సు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 13:**
శ్రీకాళహస్తి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎం.జీ.ఎం హాస్పిటల్స్ సహకారంతో గుండె కొట్టుకోవడం ఆగిపోయే సమయంలో సి.పి.ఆర్ వల్ల కలిగే ప్రయోజనం ఉద్దేశించి సి.పి.ఆర్ వారోత్సవాలను శ్రీకాళహస్తి పరిధిలో 13వ తేదీనుండి 17వ తేదీ వరకు జరపాలని నిర్ణయించి సోమవారం ఎం.జీ.ఎం విద్యాసంస్థల యందు సి.పి.ఆర్ అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిథులుగా తిరుపతి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీహరి,వైస్ చైర్మన్ ఎం.జీ.ఎం డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ గుండె కొట్టుకోవడం ఆగి పోయినపుడు లేదా మెదడు లేదా ఇతర ముఖ్యమైన అవయవాలకు సరిగా రక్త ప్రసరణ జరగనపుడు మనిషి చనిపోయే ప్రమాదం వున్నపుడు సి.పి.ఆర్ చేయటం వలన ప్రాణంకాపాడే అవకాశం ఉంటుందని ప్రతీ ఒక్కరు ఈ విషయం తెలుసుకోవాలనే సదుద్దేశ్యంతో ఈ సి.పి.ఆర్ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగాసోమవారం ఎం.జీ.ఎం విద్యాసంస్థలలో ఈ కార్యక్ర మం నిర్వహించామని రాబోయే రోజుల్లో శ్రీకాళహస్తి పరిధిలోని మిగిలిన కళాశాలల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.జీ.ఎం హాస్పిటల్స్ డాక్టర్‌లు, రెడ్ క్రాస్ సొసైటీ మెంబెర్‌లు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పై దాడి
### రాజ్యాంగంపై దాడిగా భావిస్తున్నాం




**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 13:**
అన్నమయ్యజిల్లా పీలేరు సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి.భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడి చేసిన రాకేష్ కిషోర్‌పై సుమోటో కేసుగా నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్‌తో మంద కృష్ణ మాదిగ ఆదేశాలమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగానే ఎమ్మార్పీఎస్, నాయకులతో సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు. నల్ల జండాలతో ధర్నా చేసి అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో దానియల్ మాదిగ, రవీంద్ర మాదిగ, శివయ్య శ్రీనివాసులు, వాసు కొండప్ప పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గండికోట వెంకటేష్ ముల్లంగి రెడ్డప్ప, అమరాల వెంకటరమణ ముదివేడు శ్రీనివాసులు, తిరుపాల్ వెంకటప్ప వెంకటేష్, శివయ్య చెంగయ్య పెంచలయ్య మాదిగ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులతో
## కళకళలాడిన వీకోట ఎంఆర్సి భవనం.
### నూతన ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేసిన
### మండల ఎంఈఓ చంద్రశేఖర్,మురుగేష్.



**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 13:**
ఇటీవలే నూతనంగా ఎన్నికైన ఉపాధ్యాయులు సోమవారం రోజు వారికి కేటాయించిన పాఠశాలలో ప్రవేశం కొరకు విచ్చేసిన ఉపాధ్యాయులతో వీకోట ఎంఆర్సి భవనం ముందు కళకళలాడింది. నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులను ఉద్దేశించి వీకోట మండల ఎంఈఓ చంద్రశేఖర్ మరియు ఉపఎమ్ఈఓ మురుగేష్ మాట్లాడుతూ ఇక్కడి భౌగోళిక పరిస్థితులను అందుబాటులో ఉన్న సదుపాయాల గురించి సవినయంగా వారికి ఉపదేశించి ఉపాధ్యాయులలో నూతన ఉత్తేజాన్ని నింపినారు. మురుగేష్ మాట్లాడుతూ మనం చేసే ఈ ఉద్యోగానికి నీతి నిజాయితీ ధర్మంతో నడుచుకోవాలని పేద విద్యార్థులు వారి తల్లిదండ్రులు మన మీద ఉన్న భరోసాతో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించారు. కావున వారి నమ్మకం వమ్ముకాకుండా ఉపాధ్యాయు లందరూ ఇష్టపడి విద్యార్థులకు పాఠాలు బోధించి వారికి విద్యాబుద్ధులు నేర్పాలని, ప్రైవేట్ పాఠశాల ల కంటే మన ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమమైన ఫలితాలు రావాలని ,మీరు బోధించే పాఠశాలల్లో స్థానిక ప్రజల నుండి, తల్లిదండ్రుల నుండి మీకు మంచి పేరు ప్రఖ్యాతలు రావాలని హితబోధ చేసినారు.

## అబాకస్‌లో శ్రీ చైతన్య విద్యార్థి ప్రతిభ

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 13:**



శ్రీకాళహస్తి స్థానికంగా జయరాం రావు వీధిలో గల శ్రీ చైతన్య పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు చెన్నైలో జరిగినటువంటి ఇంటర్నేషనల్ అబాకస్ కాంపిటీషన్లో పాల్గొని ఘన విజయం సాధించారు, సదరు అబాకస్ పోటీలలో యువనేస్ అనే విద్యార్థి రెండో స్థానం కైవసం చేసుకున్నాడు. అంకితభావం పట్టుదల ఉంటే వివిధ రంగాలలో విద్యార్థులు రాణించవచ్చు అని ప్రిన్సిపల్ చెప్పారు, ప్రిన్సిపల్ చేతుల మీదుగా విజేతకు జ్ఞాపిక ప్రశంసా పత్రాన్ని ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుధాకర్, ప్రైమరీ ఇంచార్జ్ మాధవి లత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సీఎం,డిప్యూటీ సీఎంలకు..
### ధన్యవాదాలు తెలిపిన వి.ఓ.ఎస్



**ఎస్ ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 13:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకు వి ఓ ఎస్ మూడు సంవత్సరాల కాలపరిమితిని రద్దు చేయడంతో, విఓ ఎస్ లు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సోమవారం మండలంలోని వెలుగు కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ బాబు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల పై ఉన్న కృషితోనే, విఓఎస్ అలా బాధను గుర్తించి వారికి చేయూత నివ్వడానికి, గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను రద్దు పరచడానికి కృషి చేసిందన్నారు. ఇకను స్వయం సహాయక సంఘాల ఎదుగుదలకు కూటమి ప్రభుత్వం సంకేతాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గోపి, వి ఓ ఎస్‌లు తులసి, సుజాత, విజయ, తదితర సంఘ సహాయక సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో కల్తీ మద్యం అరికట్టాలి




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 13:**
శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున నిరసన తెలియజేశారు. ముందుగా శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి నిరసన ర్యాలీ చేస్తూ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు.అనంతరం ఎక్సైజ్ శాఖ వారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కల్తీ లిక్కర్ తాగి ఇప్పటికే ఎంతోమంది అమాయకులు చనిపోయారు. తాళిబొట్లు తెగిపోయి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ కల్తీలిక్కర్ వ్యవహారాన్ని ఎంతమాత్రం సాధారణ విషయంగా చూడకూడదు. తూతూమంత్రంగా కమిటీలు వేసి నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తే వైయస్సార్సీపీ చూస్తూ ఊరుకోదు. బాధితుల కుటుంబాలకు న్యాయం జరగాలంటే సీబీఐ విచారణ జరపాలి. శ్రీకాళహస్తిలో మహిళలు సైతం తమ తోబుట్టువులు, భర్తల ప్రాణాలు కాపాడేందుకు వైయస్సార్సీపీతో చేతులు కలపాలి. శ్రీకాళహస్తిలోని బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్‌లు రద్దు చేసేదాకా ఉద్యమిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి ఓడూరు గిరిధర్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, జడ్పీటీసీ సంధ్య రాణి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి,ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ పై అవగాహన సదస్సు
### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 13**



పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో సూపర్ జి.ఎస్.టి - సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమరనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టిపై తీసుకున్న నిర్ణయంతో పేద, మధ్య తరగతి ప్రజలకు చేకూరే ప్రయోజనాలను ఆయన వివరించారు. అనంతరం అధికారులు అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను పరిశీలించారు. ఏ ఏ ఉత్పత్తులపై ఎంత మేర జిఎస్టి తగ్గుతుందనే విషయాన్ని ప్రజలకు వివరించాలని వ్యాపారస్తులకు ఆయన సూచించారు. తదనంతరం కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు ఆయన బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ ఎన్వి. రమణారెడ్డి, బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు అర్వీ బాలా జీ, నాయకులు కుట్టి, గిరి, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, ఖాజాపీర్, బిఆర్సి కుమార్, మదన్, కిరణ్, శ్రీధర్, అమర నాథరెడ్డి, రూపేష్, సుధాకర్, జనసేన నాయకులు హరీష్, అరుణ్ పాల్గొన్నారు.

## ఆత్మ నిర్భర భారత్ స్వయం సమృద్ధి కార్యక్రమం

**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్13:**



వెదురుకుప్పం మండలపార్టీ కార్యాలయంలో ఆత్మ నిర్భర భారత్ స్వయం సమృద్ధి, కార్యక్రమం మండల అధ్యక్షుడు బోడి రెడ్డి అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమం రాష్ట్ర జిల్లా పార్టీ ఆదేశానుసారం కామసాని చెంగారెడ్డి ఆత్మ నిర్భర భారత్ స్వయం సమృద్ధి సంబంధించి ఓకల్ ఫర్ లోకల్ నినాదాన్ని ప్రతికార్యకర్త గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రజలకు అవ గాహన, కల్పించి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయం మేరకు రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, నాయకత్వాన్ని భారతీయ జనతాపార్టీ విధివిధానాలను ఇంటింటా గడపగడపకు చేరేలా కార్య కర్తలందరూ కృషి చేయాలని కోరారు. మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మ నిర్భర భారత్ ప్రతి కుటుంబం ప్రతివ్యక్తి లబ్ధిపొందే విధంగా బిజెపి కార్య కర్తలు పని చేయాలన్నారు. అదేవిధంగా భారత జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి జీఎస్టీ పేద మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని నిత్యవసర వస్తువులపై తగ్గించడం, నిర్ణయమని ప్రతి వ్యక్తికి ఏడాదికి12,000లాభంచేకూరుతుందని వివరించారు. మండల మహిళామోర్చా అధ్యక్షురాలు డి.మల్లిక మాట్లాడుతూ కళాశాలలో, పొదుపు మహిళా సంఘాల వారికి జీఎస్టీవలన కలిగిన లబ్ధిని తెలియ జేయాలని పాఠశాలలో పిల్లలకు వకృత పోటీలు నిర్వహించి, పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మెరుగైన ఫలితాలు సాధించిన పిల్లలకు బహుమతులు ఇవ్వనున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మోర్చాల అధ్యక్షులు కార్యదర్శులు ఉపాధ్యక్షులు మండల కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143